# కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక 5వ అధ్యాయము

**జారత్వమును గూర్చిన వ్యాఖ్యము**

మీలో జారత్వమున్నదని వదంతి కలదు. మీలో ఒకడు తన తండ్రిభార్యను ఉంచుకున్నాడట. అట్టి జారత్వము అన్యజనులలోనైనను జరుగదు. 2 ఇట్లుండగాను, మీరుప్పొంగుచున్నారే గాని మీరెంత మాత్రము దుఃఖపడాలఈలాటి కార్యము జేసిన వానిని మీలో నుండాలవెలివేసిన వారుకారు. 3 నేను దేహ విషయమై దూరముగానున్నను, ఆత్మ విషయమై సమీపముగా నుండామీతో కూడా ఉండనట్టుగానే ఇట్టి కార్యము ఈలాగు చేసినవానిని గూర్చి ఇదివరకే తీర్పు తీర్చి యున్నాను. 4 ఏమనగా, ప్రభువైన యేసు దినమందు వాని ఆత్మ రక్షింపబడునట్లు, శరీరేచ్ఛలు నశించుటకై, 5 మన ప్రభువైన యేసుక్రీస్తు నామమున మీరును, నా ఆత్మయు మన ప్రభువైన యేసుక్రీస్తు బలముతో కూడావచ్చినప్పుడు, అట్టి వానిని సాతానునకు అప్పగింపవలెను. 6 మీరు అతిశయపడుట మంచిది కాదు. పులిసిన పిండా కొంచెమైనను ముద్దంతయు పులియజేయునని మీరెరుగరా? 7 మీరు పులిపిండ లేనివారు గనుక క్రొత్త ముద్ద అవుటకై ఆ పాతదైన పులిపిండని తీసి పారవేయుడా ఇంతేకాక క్రీస్తు అను మన పస్కా పశువు వధింపబడెను, 8 గనుక పాతదైన పులిపిండతో నైనను, దుర్మార్గతయును దుష్టత్వమునను పులిపిండతో నైనను కాకుండా, నిష్కాపట్యమును సత్యమును అను పులియని రొట్టెతో పండుగ ఆచరింతుము.

9 జారులతో సాంగత్యము చేయవద్దని నా పత్రికలో మీకు వ్రాసి యుంటిని. .10 అయితే ఈ లోకపు జారులతోనైనను లోభులతో నైనను, దోచుకొను వారితో నైనను, విగ్రహారాధికులతోనైనను, ఏమాత్రమును సాంగత్యము చేయవద్దని కాదు ఆలాగైతే మీరు లోకములో నుండావెళ్ళిపోవలసివచ్చును గదా? 11 ఇప్పుడైతే సహోదరుడనబడిన వాడెవడైనను, జారుడుగాని, లోభిగాని, విగ్రహారాధకుడుగాని, తిట్టుబోతుగాని, త్రాగుబోతుగాని, దోచుకొనువాడు గాని అయియున్నయెడల అట్టివానితో సాంగత్యము చేయకూడదు, భుజింపను కూడదని మీకు వ్రాయుచున్నాను. 12 వెలుపలి వారికి తీర్పు తీర్చుట నాకేల? వెలుపలి వారికి దేవుడే తీర్పు తీర్చును గాని 13 మీరు లోపటివారికి తీర్పు తీర్చు వారు గనుక ఆ దుర్మార్గుని మీలో నుండా వెలివేయుడా